క్లుప్తంగా

'ఫ్యామిలీ డాక్టర్' సేవలు


కేశవరాయుని పేటలో వైద్య సేవలు అందిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ అప్పయ్య

యాడికి: మండలంలోని లక్ష్ముంపల్లె పంచాయతీ కేశవరాయుని పేట గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ అప్పయ్య తన సిబ్బందితో వెళ్లి వైద్య సేవలు అందించారు. మొదట 53 మంది రోగులకు ఓపీ చూసి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి రోగులకు వైద్య సేవలు అందించి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వైద్యం అందిస్తున్నామన్నారు. అవసరమైతే ఆరోగ్య కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేత్రదానంతో మరొకరికి చూపు


అవగాహన కల్పిస్తున్న ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రసాద్

శింగనమల: నేత్రదానం వల్ల మరొకరికీ కంటి చూపు వస్తుందని, నేత్రదానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రసాద్ సూచించారు. గురువారం పెరవలిలో కంటి పరీక్షలు నిర్వహించి నేత్రదానం పక్షోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరణాంతరం నేత్రదానం చేసి, కంటి చూపు లేని వారికి వెలుగును ప్రసాదించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో గురువారం ఏఓ స్వాతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీరభద్ర ఫర్టిలైజర్స్, కేజీఎం ఫర్టిలైజర్స్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాపుల్లో బిల్ బుక్స్, రికార్డులతోపాటు, ఎరువులు,క్రిమి సంహారక మందులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నకిలీ మందులు విక్రయించినా, బిల్ బుక్స్, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించక పోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆలయాల్లో పూజలు



హారతి అందుకుంటున్న ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు: మండలంలోని కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఆలయాలను గురువారం వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి సందర్శించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు కోమటికుంట్ల ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయం, గరుగుచింతపల్లిలోని అంకాలమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రాఘవరెడ్డి, సర్పంచ్ రామక్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

గుత్తి: గుత్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో కెమిస్ట్రీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మీనాక్షి పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పీజీలో 50 శాతం మార్కులు ఉన్న వారు సెప్టెంబర్ 2లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కాలేజీలో సంప్రదించాలన్నారు.

రూరల్ సీఐగా శివగంగాధర్‌రెడ్డి



తాడిపత్రి రూరల్: తాడిపత్రి అప్‌గ్రేడ్ రూరల్ సీఐగా శివగంగాధర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న లక్ష్మీకాంతరెడ్డిని వీఆర్‌కు పంపారు. బాధ్యతలు తీసుకున్న కొత్త సీఐకి ఎస్‌ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



భద్రత కల్పించాలి

మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాస్పత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలి. నైట్ డ్యూటీ చేసే మహిళాడాక్టర్ల , ఇతర వైద్య సిబ్బందికి ఇబ్బంది పడకుండా పోలీసులచే గస్తీ నిర్వహించాలి. ఆస్పత్రి వద్ద పగలు, రాత్రి సమయంలో వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలి. కోల్‌కత్తా వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.

– శైలజ, ఏఎన్‌ఎం, శింగనమల



ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

కోల్‌కతాలో జూనియర్ మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యంత అమానుషం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన రక్షణ చట్టాలు తీసుకురావాలి. అలాగే దుండగులపై శిక్షలను వెంటనే అమలు చేయడం వల్ల ఇంకొకరు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడలాంటే భయపడాలి. ప్రభుత్వాలు కూడా ఆస్పత్రుల వద్ద వైద్యులు, సిబ్బందికి భద్రత కల్పించినప్పుడే వారు ధైర్యంగా వైద్య సేవలు అందించగలుగుతారు.

– శంకర్‌నాయక్, తరిమెల పీహెచ్‌సీ వైద్యుడు, శింగనమల



ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని విద్యాలయాల్లో తెలుగుభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పద్యపఠనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. తెలుగు భాషా అభివృద్ధికి గిడుగు రామమూర్తి చేసిన సేవలను వివరిస్తూ, తెలుగుభాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే పాఠశాలలో క్రీడా దినోత్సవం నిర్వహించి, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



గుంతకల్లులో క్రీడల్లో రాణించిన వారిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ లక్ష్మయ్య, రిటైర్డ్ పీడీ నాగార్జున


గుంతకల్లు మండలం తిమ్మాపురంలో బహుమతులు పొందిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది


పెద్దపప్పూరులో తెలుగు భాషా, క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


పుట్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, క్రీడా దినోత్సవాలను సంయుక్తంగా నిర్వహిస్తున్న దృశ్యం


పుట్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు తల్లి వేషధారణలో విద్యార్థిని


పుట్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు కవుల వేషధారణలో విద్యార్థులు


బీకేఎస్‌లో: ఎస్ఆర్ఐటీ కళాశాలలో కాశీ విశ్వేశ్వర శర్మను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం


పామిడి టీసీ హైస్కూల్ తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమ దృశ్యం


యాడికి మోడల్ స్కూల్‌లో జాతీయ క్రీడా, మాతృభాష దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కార్మికులకు జీతాలు ఇచ్చేంత వరకూ ఆందోళన


కార్మికులకు మద్దతు తెలుపుతున్న సీపీఎం, సీపీఐ నాయకులు

బుక్కరాయసముద్రం: సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న కార్మికులందరికీ పెండింగ్ జీతాలు మంజూరు చేసేంత వరకూ ఆందోళన కొనసాగిస్తామని ఓపీడీఆర్ రాష్ట్ర నాయకుడు ఉపేంద్ర కుమార్ అన్నారు. గురువారం బీకేఎస్ మండల కేంద్రంలోని సత్యసాయి వాటర్ సరఫరా ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట వాటర్ సప్లై కార్మికులు చేపడుతున్న నిరసన కార్యక్రమం 8వ రోజుకు చేరుకుంది. వారికి ఆయనతోపాటు సీపీఎం జిల్లా నాయకులు నల్లప్ప, సీపీఐ నియోజక వర్గం కార్యదర్శి నారాయణస్వామి, సీపీఎం మండల కార్యదర్శి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు రాఘవేంద్రాచారి, దేవదాస్, కిష్టప్ప, నాగరాజు, పెద్దన్న, నల్లప్ప, లక్ష్మన్న, నారాయణ, నరేష్, విశ్వనాథ్ నరహరి, గంగప్ప, కుమార్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి


మొక్క నాటుతున్న కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరి

బుక్కరాయసముద్రం: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరి రక్షణకు కృషి చేయాలని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి సూచించారు. గురువారం మండలంలోని రెడ్డిపల్లి కేవీకేలో ప్రధాని మోదీ ప్రారంభించిన ప్లాంట్ ఫర్ మదర్ అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో, స్థలాల్లో, పాఠశాలల్లో కళాశాల ఆవరణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ జీటీ మాధవి, పశు పోషణ శాస్త్రవేత్త డాక్టర్ మాధవి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుధారాణి, సస్య ఉత్పత్తి శాస్త్రవేత్త డాక్టర్ శశికళ, పాలిటెక్నిక్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యాస్మిన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

గుత్తి రూరల్: బాల్య వివాహాల వల్ల అనర్థాలు సంభవించి తల్లీబిడ్డ ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని డీపీఎంఓ వైద్యం వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ నాగజ్యోతి అన్నారు. మండలంలోని రజాపురం గ్రామంలో ఉన్న అంబేడ్కర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే చైల్డ్‌లైన్ 1098కు సమాచారం అందించాలన్నారు. బాలికలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నా 1098 లేదా 100 కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థినులకు బాలల హక్కులు, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, టీబీ, కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమల: బాల్య వివాహాల వల్ల మానసికంగా, శారీరకంగా ఎంతో నష్టమని తరిమెల పీహెచ్‌సీ వైద్యుడు శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని పెరవలి జిల్లా పరిషత్ ఉన్న పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కౌమాదశపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ కౌమారదశలో బాలబాలికల్లో అనేక మార్పులు చోటుచేసుకుంటాయన్నారు. అలాగే బాల్య వివాహాల వల్ల అనేక ఇబ్బందులు పడతారన్నారు. విద్యార్థులు చదువు మీద ధ్యాస ఉంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. అనీమియా నివారణ కోసం ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ ఆశ్వర్థ, హెల్త్ ప్రొవైడర్ అనూష, జ్యోతి, ఏఎన్‌ఎం ఆశాబీ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గుంతకల్లు రూరల్: మండలంలోని నరసాపురం గ్రామంలో త్రైతసిద్ధాంత భగవద్గీత సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఈ నెల 26న స్వామి విగ్రహాన్ని కొలువుదీర్చి మూడు రోజులుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం సాయంత్రం నక్కనదొడ్డి, నరసాపురం గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో నరసాపురంలో విగ్రహాన్ని ఊరేగించారు.

గుత్తి: పట్టణంలోని కోట రోడ్డులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నూతన మందిరంలో త్రైత సిద్ధాంతం– ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని విగ్రహాన్ని అలంరించి. త్రైత సిద్ధాంత భక్తులతో పాటు ప్రజలు పూజలు నిర్వహించారు. 11 రోజుల పాటు శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు త్రైత సిద్ధాంతకర్త రవి కుమార్ తెలిపారు.

గార్లదిన్నె: మండలంలోని కల్లూరులో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేది కకమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ నెల 26న శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు చేసి నాలుగు రోజులపాటు పూజలు చేశారు. ఊరేగింపులో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణ వేషాధార ఆకట్టుకుంది.

సంక్షిప్త వార్తలు

హెచ్‌ఐవీపై అవగాహన కల్పించండి

గుంతకల్లుటౌన్: హెచ్ఐవీ, సుఖవ్యాధుల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి ఆయా వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అజేంద్రరావు, పీపీ యూనిట్ డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి సూచించారు. ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'మీకు తెలుసా' కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఐవీ నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు గురువారం ఆస్పత్రి మీటింగ్ హాల్‌లో సచివాలయ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అరుణ, ఐసీటీసీ కౌన్సిలర్లు ప్రసాద్, పీరానాయక్, ప్రగతి మైత్రీ పీడి నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

యల్లనూరు: మండలవ్యాప్తంగా గర్భిణులకు నార్పల ప్రాజెక్టు యల్లనూరు ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సీమంతాలను నార్పల సీడీపీఓ భారతి, సూపర్‌వైజర్ రాజామణి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేసి చీరలను పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ వీరరాజు, ఎంఈఓ చంద్రశేఖర్, వైద్యులు లోకేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

యాడికి: వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపడుతూ అప్రమత్తంగా ఉండాలని తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు సూచించారు. మండలంలోని వేములపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం డెంగీ, మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు ఓంకారమ్మ, హెచ్‌ఎం గాయత్రి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని చితక బాదిన టీచర్

గుత్తి: స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న శివసాయిని అదే పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ భారతి బెత్తంతో చితకబాదింది. హోమ్ వర్క్ చేయలేదన్న మిషతో గురువారం ఉదయం బెత్తంతో కొట్టడంతో వీపుపై వాతలు తేలాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అశోక్, అనిత ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గార్లదిన్నె: మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా తెలిపా రు. కొప్పలకొండకు చెందిన ఇద్దరు, శిరివరం గ్రామానికి చెందిన ఒకరు పెన్నానది నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుంటే కేసు నమోదు చేశామన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

బుక్కరాయసముద్రం: విద్యార్థినులు చదువుతో పాటు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని కొర్రపాడు పీహెచ్‌సీ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. గురువారం మండలంలోని కొర్రపాడులో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, హెల్త్ ఎడుకేటర్ పర్వీన్, కేశవయ్య, శ్రీదేవి, రాజేంద్రప్రసాద్, తిరుపాలమ్మ, మాధవి,, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

గార్లదిన్నె: మండలంలోని దక్షిణ ప్రాంత వ్యవసాయ యంత్రాల శిక్షణ,పరీక్ష సంస్థ (ట్రాక్టర్) నగర్‌లో గురువారం సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డైరెక్టర్ డాక్టర్ బియమ్ నాందేడే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు.

పోలీసు పహారాలో తాడిపత్రి


వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు ఫయాజ్‌బాషా ఇంటి వద్ద బందోబస్తులో పోలీసులు


వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు కందిగోపుల మురళీ ప్రసాద్‌రెడ్డి ఇంటి వద్ద పోలీస్ పికెటింగ్

తాడిపత్రి: తాడిపత్రిలో జరిగిన అల్లర్ల దృష్ట్యా పట్టణంలో పోలీసుల పహారా కొనసాగుతూనే ఉంది. వైఎస్సార్‌సీపీ, టీడీపీ నేతల ఇళ్ల వద్ద పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రాకను వ్యతిరేకిస్తూ ఈనెల 20న టీడీపీ వర్గీయులు ఆయన ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ వర్గీయులపై రాళ్ల దాడికి పాల్పడడమే కాకుండా వైఎస్సార్‌సీపీ కార్యకర్త రఫీ అలియాస్ అడ్డుపై విచక్షణా రహితంగా దాడికి దిగడంతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకుడు కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి ఇంటిపై టీడీపీ వర్గీయులు దాడి చేయడమే కాకుండా వాహనాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. దీంతో పోలీసులు శాంతి భద్రతలు అదుతప్పకుం ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు ఫయాజ్‌బాషా ఇళ్ల వద్ద పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే ప్రధాన కూడళ్లలో కూడా పోలీస్ పికెటింగ్‌ను ఏర్పాటు చేసి అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


రాకేష్ (ఫైల్)



యాడికి: మద్యంలోకి విషద్రావకం కలుపుకుని తాగి ఆత్మహత్యకు యత్నించి కర్నూలులో చికిత్స పొందుతున్న వ్యక్తి గురువారం సాయంత్రం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. తూట్రాళ్లపల్లెకు చెందిన రజక రాకేష్(23)కు ఎనిమిది నెలల క్రితం యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన నగరూరు స్వప్నతో వివాహమైందిది. ప్రస్తుతం స్వప్న 6 నెలల గర్భిణి. రాకేష్ కొంత కాలంగా తాగుడుకు బానిస కావడంతో కడుపు నొప్పి వచ్చేది. దీంతో పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందినా నయం కాకపోవడంతో బుధవారం రాత్రి మద్యంలోకి విష ద్రావకం కలుపుకుని తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన కుటంబ సభ్యులు రాకేష్‌ను తాడిపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. అతడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యాడికి వాసి దుర్మరణం


మృతి చెందిన చాకలి రాజు

యాడికి: ద్విచక్ర వాహనం అదుపు తప్పటంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలైన సంఘటన యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామ సమీపంలోని కోన క్షేత్రం రహదారిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. వేములపాడు గ్రామానికి చెందిన చాకలి నాగరాజు, రామాంజనమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. నాగరాజు లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం నేరెడుచెర్ల గ్రామ సమీపంలోని కంబగిరి స్వామి దేవ స్థానంలో గురువారం ఉదయం వేములపాడు గ్రామస్తులు నిర్వహిస్తున్న చిన్నారుల కేశ ఖండన కార్యక్రమానికి నాగరాజుతో పాటు మరో ఇద్దరు వెళ్లారు. అనంతరం తిరుగు ప్రయాణంలో వంక మిట్టపల్లె వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన వేములపాడు గ్రామస్తులు క్షతగాత్రులను యాడికి ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తాడిపత్రికి తరలించారు. కాగా వంకమిట్టపల్లె వద్ద చాకలి నాగరాజు మృతి చెందాడని సమాచారం అందుకున్న వేములపాడు గ్రామస్తులు అక్కడకు చేరుకొని విగత జీవిగా పడి ఉన్న నాగరాజు మృతదేహాన్ని చూచి కన్నీటి పర్యంతయ్యారు. ఘటనపై మృతుడి భార్య రామాంజనమ్మ ఫిర్యాదు మేరకు ప్యాపిలి మండలం రాచర్ల పోలీసులు కేసు నమోదు చేసు కున్నారు.

తాగుబోతుల వీరంగం



తాగుబోతల దాడిలో గాయపడిన శ్రీరాములు సంజీవరాయుడు

గుత్తి: గుత్తిలో గురువారం నలుగురు తాగుబోతులు వీరంగం సృష్టించారు. అకారణంగా కట్టెలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేసి ఐదుగురిని గాయపరిచారు. పోలీసులు తెలిపిన మేరకు.... గుర్తికి చెందిన గంగరాజుతో పాటు మరో ముగ్గురు తప్ప తాగి కల్లు దుకాణం వద్దకెళ్లి నిర్వాహకుడు శ్రీరాములతో అకారణంగా గొడవ పెట్టుకున్నారు. అంతటితో ఆగకుండా చేతికి చిక్కిన రాళ్లు, కట్టెలతో దాడి చేశారు. అడ్డుకోబోయిన శ్రీరాములు కుమార్తె లీలావతి, కుమారుడు జనార్దన్, సర్ది జెప్పడానికి వచ్చిన సంజీవరాయుడు, ఆయన భార్య మల్లేశ్వరిపై కూడా దాడి చేశారు. ఇందులో శ్రీరాములు, సంజీవరాయుడు తీవ్రంగా గాయపడ్డారు. లీలావతి, జనార్దన్, మల్లేశ్వరికి స్వల్ప గాయాలయ్యాయి. దాడికి కారణమైన గంగరాజుకు సైతం గాయాలయ్యాయి. పరస్పర ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

పెన్నాలో చిక్కిన ఓళిగ చేప


చేపను చూపుతున్న యువకుడు

పామిడి: పామిడి సమీపంలో పెన్నానదిలో గురువారం ఓ యువకుడికి ఓళిగ చేప చిక్కింది. ఇటీవల భారీ వరదలకు వివిధ రకాల చేపలు పెన్నానదికి కొట్టుకు వచ్చాయి. అందులో భాగంగా నీటి ప్రవాహం తగ్గడంతో యువకులు చేపల వేట ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఓ యువకుడికి 10 కిలోల ఓళిగ చేప చిక్కింది. అరుదైన ఈ చేపను తిలకించడానికి జనం క్యూ కట్టారు.

మోడల్ స్కూల్‌కు స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు


స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డు అందుకున్న పాఠశాల ప్రిన్సిపాల్,విద్యార్థులు

గార్లదిన్నె: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు స్పోర్ట్స్ ఎక్సె లెన్స్ అవార్డు వచ్చినట్లు ప్రిన్సిపాల్ సతీష్ తెలిపారు.గురువారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కలెక్టర్ వినోద్ కుమార్ అధ్యక్షతన జిల్లా రెవెన్యూ భవనంలో స్కూల్ గేమ్స్ సమావేశం నిర్వహించారన్నారు. 2023–24లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో బాక్సింగ్, స్విమ్మింగ్ ,ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్‌లో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో గార్లదిన్నె మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ సాధించ డంతో 180 పాయింట్లు సాధించి మూడో స్థానంలో స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ అవార్డుకు ఎంపికైందన్నారు గురువారం అనంతపురంలో కలెక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ఎంఈఓ చంద్రనాయక్, ప్రిన్సిపాల్ సతీష్ అవార్డు, మెమోంటో అందుకున్నారు.